This Question Paper contains 4 Printed Pages.

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** అనే విభాగాలుంటాయి.
2. **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కి సమాధాన పత్రంలో, **Part-B** కి ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.
3. అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (Internal choice) ఉంటుంది.
4. మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **2** గం॥ **30** ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part-A

ClassResult.in

***Time : 2 hours 15 minutes*** ***Marks : 30***

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**(అ) 1. ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో రాయండి.** **4×1=4**

అ. రావణుడు యుద్ధభూమిలో ప్రళయకాల రుద్రుడిలా విజృంభిస్తున్నాడు.

ఆ. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

ఇ. సీత ఇష్టాన్ని తోసివేయలేక ఆ మాయలేడిని చంపి అయినా సరే తేవడానికి సంసిద్ధుడయ్యాడు శ్రీరాముడు.

ఈ. సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.

(అ) **ఇచ్చిన అపరిచిత పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4×1=4**

అనువుగాని చోట అధికుల మనరాదు
కొంచెముండుటెల్ల కొదువ కాదు
కొండ అద్దమందు కొంచెమై యుండదా!
విశ్వదాభిరామ! వినురవేమ!

**ప్రశ్నలు :**

2. కొదువ కాని అంశము ఏమి?
3. అద్దంలో కొంచెమై ఉండేది ఏమి?
4. అధికులమని ఎక్కడ అనరాదు?
5. పై పద్యము అనుసరించి ఒక ప్రశ్న తయారు చేయండి.

(ఇ) **ఈ క్రింది పేరాను చదివి, ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయండి.** **4× $\frac{1}{2}$ =2**

తెలుగు సాహిత్యంలోని పంచకావ్యాల్లో మనుచరిత్రను మొట్టమొదట లెక్కపెడతారు. ఆంధ్ర ప్రబంధ కవులలో ప్రథమ పూజ అల్లసాని పెద్దన గారికే చేస్తారు. తెలుగులో ఆదికవి నన్నయ, కవిబ్రహ్మ తిక్కన, ప్రబంధ పరమేశ్వరుడు ఎర్రన, కవిసార్వభౌమ శ్రీనాథుడు వంటి కవులు చాలామంది ఉన్నా, మన సాహితీ రంగంలో కొంచెం ఎత్తుగా కనిపించే నేర్పరి ఆంధ్ర కవితా పితామహ బిరుదాంకితులు అల్లసాని పెద్దన గారే. దీనికి కారణం శ్రీకృష్ణదేవరాయల వారు అందరికన్నా పెద్దన గారికి పెద్దపీట వేయడమే! ఆయన సహజంగా ఉన్నతుడు. దానికి కారణం పూర్వకవుల శుభలక్షణాలన్నీ ఆయనలో కేంద్రీకృతం కావడమే!

ClassResult.in

**ప్రశ్నలు :**

6. అల్లసాని పెద్దన గారికి గల బిరుదేమి?
7. పంచ కావ్యాలలో మొదటి కావ్యమేది?
8. అల్లసాని పెద్దన గారిలో కేంద్రీకృతమైన అంశమేది?
9. పై గద్యము ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

ఇ. క్రింది లేఖను చదివి దాని ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి. $4 \times \frac{1}{2} = 2$

హైదరాబాద్

oooooooo

ప్రియమైన శారదకు,

నీ సోదరి అమృత వ్రాయు లేఖ.

ఇక్కడ అంతా క్షేమము. అక్కడ మీరంతా కుశలమని తలచెదను.

ఒక ప్రాంతంలో మాట్లాడే భాష అక్కడివారికి చాలా ఇష్టంగా ఉంటుంది. మనందరి మాతృభాష తెలుగు. తెలుగు చాలా తీయనైన భాష. తెలుగును పాశ్చాత్యులు 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అంటారు. మన భాషలో అనేక సామెతలు, జాతీయాలు పదబంధాలు ఉన్నాయి. తెలుగులో చాలామంది కవులు, రచయితలు కలరు. విదేశీయులు కూడా మెచ్చుకొన్న భాష మన తెలుగు భాష. ఎంతో మంది చక్రవర్తులు, రాజులు, జమీందారులు ఆదరించి, అభిమానించిన భాష మన తెలుగు భాష.

తెలుగు భాషలో ఎవరి ప్రాంతపు మాండలికము వారికిష్టం. ఎవరి ప్రాంతపు యాస వారికిష్టం. ఎవరి ప్రాంతపు నుడికారాలు, పదబంధాలు, సామెతలు వారికి మక్కువ. ఎవరు ఎలా మాట్లాడినా అది మధురమైన మన తెలుగు భాషే! అందుకే మన భాషాభివృద్ధికి మనమందరం పాటుపడదాం! సెలవు తీసుకుంటాను.

ClassResult.in

మీ పెద్దలకు నమస్కారాలు. తప్పక ఉత్తరం రాయగలవు.

ఇట్లు

నీ సోదరి,

అమృత.

ప్రశ్నలు :

10. తెలుగు భాషను పాశ్చాత్యులు ఏమన్నారు?

11. తెలుగు భాషలో ఏమి ఉన్నాయి?

12. పై లేఖ ఎవరు ఎవరికి రాశారు?

13. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

(18 మార్కులు)

**(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** 2× 2 =4

14. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.

15. "నీ చేతిలో చావడం కన్నా, శ్రీరాముని చేతిలో చావడమే నయం" అన్న మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.** 1× 4 =4

16. రామ రావణ యుద్ధాన్ని వర్ణించండి.

**లేదా**

సీతారాములు వనవాసానికి వెళ్ళడానికి గల కారణమేమి?

**(ఇ) ఏవేని రెండు ప్రశ్నలకు పది వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి.** 2× 5 =10

17. చూడాకర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన చర్చను సంభాషణా రూపంలో రాయండి.

ClassResult.in

**లేదా**

మీ పాఠశాలలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

18. మీ పాఠశాలను సందర్శించిన కవి/కవయిత్రిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళిని రూపొందించండి.

**లేదా**

బాలికల విద్య ఆవశ్యకతను వివరిస్తూ ఒక కరపత్రం రాయండి.

---

*This Question Paper contains 4 Printed Pages.*

**02T(B)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే రాసి, **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణాంశాలు)** **10 మార్కులు**

- ఈ క్రింది ప్రశ్నలలో సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, బ్రాకెట్లలో ఆ జవాబులను సూచించే అక్షరాన్ని (Bold letters) రాయండి. **20× $\frac{1}{2}$ =10**

**1.** "హైందవ భూమి నీ వగిది దుశ్చరిత్రముల్ సాగునే?" [ ]

(ఈ వాక్యమునకు సరియైన ఆధునిక వచనమును గుర్తించండి.)

(A) హైందవ భూమిపై ఇటువంటి చెడుపనులు సాగుతూనే ఉంటాయి.

(B) హైందవ భూమిపై ఇటువంటి చెడుపనులు సాగుతాయా?

(C) హైందవ భూమిపై ఇంతకుముందు చెడుపనులు జరిగాయి.

(D) హైందవ భూమిపై ఎప్పుడూ ఎలాంటి చెడుపనులు చేయరు.

**2.** "ఏనే పాపాత్ముని ముఖంబు వీక్షించితినో?" [ ]

(ఆధునిక వచనాన్ని గుర్తించండి.)

(A) నేను పాపాత్ముని ముఖం చూడనో?

(B) నేను ఏ పాపాత్ముని ముఖాన్ని చూడవలదానో?

(C) నేను ఏ పాపాత్ముని ముఖాన్ని చూశానో?

(D) నేను ఏ పాపాత్ముని ముఖం చూడగలనో?



ClassResult.in

3. మంచి స్నేహం మనిషిని ముత్యంలా మారుస్తుంది. [ ]

(కర్మణి వాక్యాన్ని గుర్తించండి.)

(A) మంచి స్నేహం చేత మనిషి ముత్యంలా మార్చబడతాడు.

(B) మంచి స్నేహం వలన మనిషి ముత్యంలా మార్చబడడు.

(C) మంచి స్నేహం వలన మనిషి మంచి ముత్యాన్ని ధరిస్తాడు.

(D) మంచి స్నేహం లోనే మనిషి ముత్యాన్ని చూస్తాడు.

4. నా ధనం మొత్తం గ్రహించబడింది. [ ]

(కర్తరి వాక్యాన్ని గుర్తించండి.)

(A) నా ధనం మొత్తం గ్రహించకూడదనుకున్నాడు.

(B) నా ధనం మొత్తం గ్రహించగలడు.

(C) నా ధనం మొత్తం గ్రహించాడు.

(D) నా ధనం మొత్తం గ్రహించలేడు.

5. "నాతో గుడికి రావద్దు" అని సీత చెప్పింది. [ ]

(పరోక్ష కథనాన్ని గుర్తించండి.)

(A) తనను కూడా గుడికి తీసుకొని వెళ్ళమని సీత చెప్పింది.

(B) తనతో గుడికి రావద్దని సీత చెప్పింది.

(C) ఆమెతో కలిసి గుడికి రమ్మని సీత చెప్పింది.

(D) తను ఎప్పటికీ గుడికి రానని సీత చెప్పింది.

6. తాను పండుతున్నానని ఒక ఇల్లాలు అన్నది. [ ]

(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి.)

(A) "అతడు పండుతాడు" ఒక ఇల్లాలన్నది.

(B) "ఆమె పండగలదు" అని ఒక ఇల్లాలన్నది.

(C) "నేను పండుతున్నాను" అని ఒక ఇల్లాలు అన్నది.

(D) "తాను పంట వేశాను" అని ఒక ఇల్లాలు అన్నది.

7. పల్లెటూరి జీవితం ఎంతో మనోహరమైనది. [ ]
(దీనికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి.)
(A) పల్లెటూరి జీవితం కొంచెం మనోహరమైనది.
(B) పట్టణ జీవితం చాలా మనోహరమైనది కాదు.
(C) పల్లెటూరి జీవితం ఎంతో మనోహరమైనది కాదు.
(D) పల్లెటూరి జీవితంలో మనోహరమైనదేదీ లేదు.

8. మానవుడు తన చుట్టూ ఉన్న అందాలను చూసి పరవశించాడు. [ ]
(ఏ రకమయిన వాక్యమో గుర్తించండి.)
(A) సామాన్య వాక్యము
(B) సంశ్లిష్ట వాక్యము
(C) సంయుక్త వాక్యము
(D) కర్మణి వాక్యము

9. విమల తెలివైనది. విమల అందమైనది. [ ]
(సరైన సంయుక్త వాక్యం గుర్తించండి.)
(A) విమల తెలివి తక్కువది మరియు అందము లేనిది.
(B) విమల అందమైనది మరియు తెలివిలేనిది.
(C) విమల తెలివైనది మరియు అందమైనది.
(D) విమల తెలివైనది మరియు మందమైనది.

ClassResult.in

10. చెట్టుకు పూత పూస్తే, కాయలు కాస్తాయి. [ ]
(ఏ రకమైన వాక్యమో గుర్తించండి.)
(A) చేదర్థకం
(B) క్త్వార్థకము
(C) అప్యర్థకము
(D) శత్రర్థకము

11. శారద సినిమా చూచి, నిద్ర పోయింది. [ ]
(ఏ రకమైన వాక్యమో గుర్తించండి.)
(A) క్త్వార్థకము
(B) శత్రర్థకము
(C) నిషేధార్థకము
(D) అప్యర్థకము

12. అజయ్ బాగా చదివినా, మార్కులు రాలేదు. [ ]
(ఏ రకమైన వాక్యము)
(A) సందేహార్థకము
(B) చేదర్థకము
(C) అప్యర్థకము
(D) క్త్వార్థకము

13. ఔరా! ఈ చిత్రము ఎంత అందంగా ఉన్నది! [ ]

(ఏ రకమైన వాక్యము?)

(A) ఆశ్చర్యార్థకము (B) హేత్వర్థకము

(C) ప్రశ్నార్థకము (D) ఆశీరర్థకము

14. దయయుంచి ప్రతిరోజూ ఒక మంచి పని చేయండి. [ ]

(ఏ రకమైన వాక్యము?)

(A) సామర్థ్యార్థకం (B) ప్రార్థనార్థకము

(C) హేత్వర్థకము (D) సంభావనార్థకము

- **ఈ క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

15. భగీరథ ప్రయత్నం ..........................................................................

..........................................................................

16. సుగ్రీవాజ్ఞ ..........................................................................

..........................................................................

17. రూపుమాపడం ..........................................................................

..........................................................................

ClassResult.in

- **క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

18. ప్రేమ ఆప్యాయతలు ..........................................................................

..........................................................................

19. మిన్నందుకొను ..........................................................................

..........................................................................

20. మర్మము ..........................................................................

..........................................................................